## ఆర్థిక సమ్మిళిత పథకాల సంపూర్ణ అమలు ప్రచార పోస్టర్ ఆవిష్కరణ

- అర్హులందరికీ కేంద్ర ప్రభుత్వ ఆర్థిక పథకాల ప్రయోజనాలు అందించడమే లక్ష్యం...

సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి

2






# మనం

## మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శుక్రవారం । 16 । అక్టోబర్ । 2026 పేజీలు: 10




### బతుకమ్మ రోజు

# కోమటి చెరువు కట్టపైనే ఉంటా..

యువత రీల్స్ మాయలో పడొద్దు...

మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు

- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక..

విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలి

- సిద్దిపేట విద్యారంగ అభివృద్ధికి కృషి..

భవిష్యత్తులో యూనివర్సిటీ ఏర్పాటే లక్ష్యం

3

## తాగునీటి సరఫరాకు ప్రత్యామ్నాయ ప్రణాళికలు

# అమలు చేయాలి

పంటల రక్షణకు రానున్న 15-20 రోజులు కీలకం.

నీటి సంరక్షణ, ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి:

సీఎస్ సంజయ్ జాజు





3

సంగారెడ్డి, అక్టోబర్ 15 మనం న్యూస్ ప్రతినిధి :- ఎల్నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో చోటు చేసుకుంటున్న మార్పులు, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రస్తుత పంటలను కాపాడేందుకు వ్యవసాయ, విద్యుత్, నీటిపారుదల శాఖలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు.

# రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలకు కేంద్రంగా పటాన్‌చెరు




- ప్రతి విద్యార్థి దినచర్యలో క్రీడలు భాగం కావాలి
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రాష్ట్ర స్థాయి క్రీడలకు బందోబస్తు కల్పించడంలో పోలీసుల ఘోర వైఫల్యం
- డీజీపీ, సీఎంకు ఫిర్యాదు చేస్తాం
- పటాన్చెరులో అట్టహాసంగా ప్రారంభమైన 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 బాలుర బాలికల రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలు

2



# రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలకు కేంద్రంగా పటాన్‌చెరు

**- ప్రతి విద్యార్థి దినచర్యలో క్రీడలు భాగం కావాలి**
**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**- రాష్ట్ర స్థాయి క్రీడలకు బందోబస్తు కల్పించడంలో పోలీసుల ఘోర వైఫల్యం**
**- డీజీపీ, సీఎంకు ఫిర్యాదు చేస్తాం**
**- పటాన్చెరులో అట్టహాసంగా ప్రారంభమైన 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 బాలుర బాలికల రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలు**






పటాన్ చెరు, అక్టోబర్ 15 (మనం న్యూస్) : పటాన్ చెరు నియోజకవర్గ కేంద్రాన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలకు ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రతి విద్యార్థి దైనందిన జీవితంలో క్రీడలు భాగం కావాలని, క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల అలవడతాయని పేర్కొన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో నిర్వహిస్తున్న 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-17 బాలబాలికల రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలను గురువారం సాయంత్రం జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణితో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాలకు చెందిన 200 మందికి పైగా క్రీడాకారులు పోటీలలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. హాజరైన క్రీడాకారులకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. క్రీడాకారులకు అవసరమైన మైదానాలు, వసతులు, ఇతర సౌకర్యాలను కల్పిస్తూ పటాన్చెరును క్రీడా రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలకు హాజరైన క్రీడాకారులకు అవసరమైన సదుపాయాలను తన సొంత నిధులతో ఏర్పాటు చేయడం ద్వారా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి క్రీడల పట్ల తనకున్న నిబద్ధతను చాటుకున్నారు.

### రాష్ట్రస్థాయి క్రీడలకు పోలీసుల బందోబస్తు ఏదీ?

రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల నిర్వహణకు తగిన పోలీసు బందోబస్తు కల్పించడంలో పటాన్ చెరులో పోలీసులు ఘోరంగా విఫలమయ్యారని ఎమ్మెల్యే జిఎంఆర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి క్రీడాకారులు, కోచ్లు, నిర్వాహకులు హాజరయ్యే ఇలాంటి ప్రతిష్ఠాత్మక పోటీలకు భద్రత కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. క్రీడా కార్యక్రమాల పట్ల పోలీసులు తమ వైఖరిని మార్చుకోవాలని సూచించారు. ఈ వ్యవహారంపై రాష్ట్ర డీజీపీతో పాటు ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వర్ నాయక్, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మైత్రి క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, పృథ్వీరాజ్, అశోక్, వెంకటేష్, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఆర్థిక సమ్మిళిత పథకాల సంపూర్ణ అమలు ప్రచార పోస్టర్ ఆవిష్కరణ

**- అర్హులందరికీ కేంద్ర ప్రభుత్వ ఆర్థిక పథకాల ప్రయోజనాలు అందించడమే లక్ష్యం... సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి**



మనం న్యూస్ - సిద్ధిపేట రిపోర్టర్ అక్టోబర్ 15: కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆర్థిక సమ్మిళిత పథకాల సంపూర్ణ అమలు ప్రచార కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను సిద్ధిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆవిష్కరించారు. జిల్లావ్యాప్తంగా అక్టోబర్ 21 నుంచి డిసెంబర్ 31, 2026 వరకు ఈ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ కేంద్ర ప్రభుత్వ ఆర్థిక పథకాల ప్రయోజనాలను అందించడంతో పాటు, బ్యాంకింగ్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడం, ఆర్థిక సమ్మిళితాన్ని విస్తృతం చేయడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు.

### జిల్లావ్యాప్తంగా ప్రత్యేక శిబిరాలు

ప్రచార కార్యక్రమంలో భాగంగా సిద్ధిపేట జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల పరిధిలో బ్యాంకుల ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన, సేవా శిబిరాలను నిర్వహించనున్నారు. ప్రతి గ్రామ పంచాయతీ, పట్టణ స్థానిక సంస్థ పరిధిలో కనీసం ఒక శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ శిబిరాల ద్వారా ప్రజలకు వివిధ ఆర్థిక పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు, అర్హులైన వారికి పథకాల్లో నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తారు.

### నాలుగు ప్రధాన పథకాలపై అవగాహన

ఈ ప్రచారంలో ప్రధానమంత్రి జన్ధన్ యోజన:-

(ౖకఙ్ఞ్య), ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (ౖకఙఒఙ్ఞ), ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (ౖకఙ్ఖఙ్ఞ), అటల్ పెన్షన్ యోజన

(అ్ఙ్య) పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు.

ప్రధానమంత్రి జన్ధన్ యోజన ద్వారా బ్యాంకింగ్ సేవలను అందరికీ చేరువ చేయడం, జీవన్ జ్యోతి బీమా యోజన ద్వారా జీవిత బీమా రక్షణ కల్పించడం, సురక్ష బీమా యోజన ద్వారా ప్రమాద బీమా సౌకర్యం అందించడం, అటల్ పెన్షన్ యోజన ద్వారా అర్హులైన వారికి వృద్ధాప్యంలో ఆర్థిక భద్రత కల్పించడం వంటి అంశాలను ప్రజలకు వివరించనున్నారు.

వీటితో పాటు ఆధార్ సీడింగ్, బ్యాంకు ఖాతాలకు సంబంధించిన సేవలు, ఇతర ఆర్థిక సమ్మిళిత సేవలను కూడా శిబిరాల ద్వారా అందించేందుకు చర్యలు తీసుకోనున్నారు.

### బ్యాంకుల సమన్వయంతో అమలు

ఈ ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లాలోని అన్ని బ్యాంకులు, శాఖా నిర్వాహకులు, బ్యాంక్ కరస్పాండెంట్లు (బీసీలు), ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలు (ఎఫ్ఎల్సీలు), సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ (సీఎఫ్ఎల్) సిబ్బంది సమన్వయంతో పనిచేయనున్నారు.

ప్రభుత్వ ఆర్థిక పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా బ్యాంకులు, సంబంధిత ప్రభుత్వ శాఖలు సమన్వయంతో కృషి చేయాలని లీడ్ బ్యాంక్ కార్యాలయం సూచించింది. ప్రజలు తమ సమీపంలోని బ్యాంకులను లేదా ఆయా ప్రాంతాల్లో నిర్వహించే ప్రత్యేక శిబిరాలను సంప్రదించి, పథకాల వివరాలు తెలుసుకోవాలని, అర్హతను బట్టి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరింది.



# గౌరీమాతకు పూజలు నిర్వహించిన మహిళా ఉద్యోగులు

### మహిళల ఆటపాటలతో సందడిగా మారిన కలెక్టరేట్



సంగారెడ్డి, అక్టోబర్ 15 మనం న్యూస్ ప్రతినిధి : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబురాల్లో భాగంగా సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో గురువారం ఉద్యానవన, వ్యవసాయ, వైద్య ఆరోగ్య శాఖల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ లలితాదేవి, ఉద్యానవన శాఖ అధికారి పి. సోమేశ్వర్రావు, టీజీవో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వైద్యనాథ్ పూజా కార్యక్రమాల్లో పాల్గొని గౌరీమాతకు, బతుకమ్మలకు పూజలు నిర్వహించారు. మహిళా ఉద్యోగులు సంప్రదాయబద్ధంగా బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. డాక్టర్ లలితాదేవి మాట్లాడుతూ, పూలను దైవాలుగా కొలుస్తూ ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో ఉద్యానవన, వ్యవసాయ, వైద్య ఆరోగ్య శాఖల మహిళా ఉద్యోగులు , వారి కుటుంబ సభ్యులు, కలెక్టరేట్ సమీప కాలనీల వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరాకు ప్రత్యామ్నాయ ప్రణాళికలు అమలు చేయాలి

**పంటల రక్షణకు రానున్న 15-20 రోజులు కీలకం.**

**నీటి సంరక్షణ, ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి:**

**సీఎస్ సంజయ్ జాజు**



సంగారెడ్డి, అక్టోబర్ 15 మనం న్యూస్ ప్రతినిధి :- ఎల్నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో చోటు చేసుకుంటున్న మార్పులు, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రస్తుత పంటలను కాపాడేందుకు వ్యవసాయ, విద్యుత్, నీటిపారుదల శాఖలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు.

ఎల్నినో ప్రభావంతో నీటి లభ్యత, వ్యవసాయ రంగంపై పడే ప్రభావాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు గురువారం సీఎస్ సంగారెడ్డి జిల్లాలో పర్యటించారు. ఇందులో భాగంగా సింగూరు జలాశయంలో నీటి నిల్వలను పరిశీలించారు.

అనంతరం పుల్కల్ మండలం పెద్దారెడ్డిపేట వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లో ట్రాన్స్కో సీఎండీ జితేష్ వి. పాటిల్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి, నీటిపారుదల, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్, వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, గ్రామీణాభివృద్ధి తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.

సంగారెడ్డి, కామారెడ్డి, నిజామాబాద్, మెదక్ జిల్లాల్లో తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ చర్యలపై సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సింగూరు జలాశయంలో నీటిమట్టం, జిల్లాలో తాగునీటి లభ్యత, వర్షపాతం, పంటల సాగు పరిస్థితులు, తాగునీటి సరఫరాకు రూపొందించిన ప్రత్యామ్నాయ ప్రణాళికల గురించి సీఎస్కు వివరించారు.

ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, సింగూరు, మంజీరా జలాశయాల్లో నీటి నిల్వలు, భూగర్భ జలాల పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని అందుబాటులో ఉన్న నీటిని ప్రణాళికాబద్ధంగా వినియోగించాలని సూచించారు. గ్రామాల వారీగా తాగునీటి అవసరాలను గుర్తించి, అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో కార్యాచరణ ప్రణాళికలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. అగ్రిమెంటేషన్ అవసరమైన పనులన్నింటినీ నవంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో అవసరమైనప్పుడు నీటి రవాణా ఏర్పాట్లు చేయడంతో పాటు అవసరమైన బోర్వెల్లను హైరింగ్ చేసుకోవడానికి చర్యలు చేపట్టాలని సూచించారు.

రానున్న 15-20 రోజులు పంటల రక్షణకు అత్యంత కీలకమైనందున వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పంటల పరిస్థితులను పరిశీలించి రైతులకు అవసరమైన సూచనలు అందించాలని తెలిపారు. ట్రాన్స్ఫార్మర్లపై అధిక విద్యుత్ భారం పడకుండా చర్యలు తీసుకోవడంతో పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలన్నారు. నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఆరుతడి, స్వల్పకాలిక ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.



పశుగ్రాసం కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, వీబీజీ రామ్ జీ పథకం కింద నీటి సంరక్షణ పనులు, నీటి నిల్వ కుంటల నిర్మాణం వంటి పనులను గుర్తించి చేపట్టాలని, అవసరమైన పనుల జాబితాను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.

అనంతరం చౌటకూర్ గ్రామంలో కౌలు రైతు గొల్ల మహేష్ ఏడు ఎకరాల్లో సాగు చేస్తున్న పత్తి పంటను సీఎస్ పరిశీలించారు. వర్షాలు సకాలంలో కురవకపోవడంతో పత్తి దిగుబడి గణనీయంగా తగ్గే అవకాశం ఉందని రైతు వివరించారు. వర్షపాతం లోటు, వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగు చేయగల స్వల్పకాలిక కూరగాయ పంటలను సాగు చేయాలని సీఎస్ సూచించారు.



ట్రాన్స్కో సీఎండీ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భ జలమట్టాలు తగ్గి విద్యుత్ మోటార్లు, ట్రాన్స్ఫార్మర్లపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉందన్నారు. రైతులు తక్కువ నీటితో సాగు చేయగల ఆకుకూరలు, కూరగాయలను పండించడంతో పాటు కోళ్ల పెంపకం, గొర్రెల పెంపకం వంటి అనుబంధ రంగాల ద్వారా అదనపు ఆదాయం పొందేలా సంబంధిత శాఖల అధికారులు తగిన సలహాలు, సూచనలు అందించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, నీటిపారుదల, ఆర్డబ్ల్యూఎస్, వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, గ్రామీణాభివృద్ధి, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

---

# బతుకమ్మ రోజు కోమటి చెరువు కట్టపైనే ఉంటా..

**యువత రీల్స్ మాయలో పడొద్దు...**

**మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు**

**- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక..**

**విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలి**

**- సిద్దిపేట విద్యారంగ అభివృద్ధికి కృషి.. భవిష్యత్తులో యూనివర్సిటీ ఏర్పాటే లక్ష్యం**



మనం న్యూస్ - సిద్దిపేట రిపోర్టర్ అక్టోబర్ 15: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రజల మధ్యే జరుపుకోవడం తనకు ఎంతో సంతోషాన్నిస్తుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సద్దుల బతుకమ్మ రోజున విదేశాల నుంచి సంబరాలకు ఆహ్వానాలు వచ్చినా, సిద్దిపేట ప్రజలతో కలిసి కోమటి చెరువు కట్టపైనే బతుకమ్మ పండుగ జరుపుకుంటానని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, పూల పండుగ వైభవానికి బతుకమ్మ ప్రతీక అని పేర్కొన్నారు.

సిద్దిపేట పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్లో ప్రతిభ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో హరీశ్ రావు పాల్గొని మాట్లాడారు. తరాలు మారుతున్నా బతుకమ్మ పండుగ ప్రాధాన్యత తగ్గడం లేదని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. బతుకమ్మ పండుగ మన ఆడపడుచుల ఆత్మగౌరవానికి, తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.

**విద్యారంగంలో సిద్దిపేటను మరింత ముందుకు తీసుకెళ్తాం**

విద్యారంగంలో సిద్దిపేటను మరింత అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని హరీశ్ రావు తెలిపారు. విద్యార్థులకు ఉన్నత విద్యను చేరువ చేయడంతో పాటు, భవిష్యత్తులో సిద్దిపేటలో యూనివర్సిటీ ఏర్పాటు కోసం కృషి చేస్తామని వెల్లడించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని సాధించే దిశగా నిరంతరం శ్రమించాలని సూచించారు. విద్యే ఉజ్వల భవిష్యత్తుకు పునాది అని, కష్టపడి చదివినప్పుడే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోగలమని పేర్కొన్నారు.

**రీల్స్ మాయలో పడొద్దు.. చదువే భవిష్యత్తుకు బాట**

ప్రస్తుత డిజిటల్ యుగంలో యువత సోషల్ మీడియా, రీల్స్కు ఆకర్షితులై విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దని హరీశ్ రావు సూచించారు. సోషల్ మీడియాను అవసరమైన మేరకే వినియోగించుకుంటూ, చదువుపై ఎక్కువ సమయం కేటాయించాలని హితవు పలికారు. విద్యార్థులు పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, సమకాలీన అంశాలపై అవగాహన పెంచుకోవాలని, కరెంట్ అఫైర్స్పై పట్టు సాధించాలని సూచించారు.

సోషల్ మీడియాలో పరిచయాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులతో పరిచయాలు పెంచుకునే సమయంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఆవేశంలోనో, తొందరపాటుతోనో తీసుకునే నిర్ణయాలు జీవితాలపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని హెచ్చరించారు. యువత తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రతి అడుగు ఆలోచనాత్మకంగా వేయాలని సూచించారు.

**ఉద్యోగాలు సాధించాలి.. వ్యాపార రంగంలోనూ రాణించాలి**

యువత బాగా చదివి ఉన్నతమైన ఉద్యోగాలు సాధించడంతో పాటు, వ్యాపార రంగంలోనూ రాణించాలని హరీశ్ రావు పిలుపునిచ్చారు. ఇతరులపై ఆధారపడకుండా తమ కాళ్లపై తాము నిలబడే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. లక్ష్య సాధనకు క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర కృషి ఎంతో అవసరమని పేర్కొన్నారు.

విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి, నైపుణ్యాలను పెంపొందించుకుంటూ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని సూచించారు. యువత సాధించే విజయాలే కుటుంబాలకు, సమాజానికి గర్వకారణమని పేర్కొంటూ, చదువుతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ ముందుకు సాగాలని హరీశ్ రావు ఆకాంక్షించారు.



ప్రతిభ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బతుకమ్మ సంబరాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటిచెప్పడంతో పాటు విద్యార్థుల్లో చదువు, క్రమశిక్షణ, భవిష్యత్తుపై స్పష్టమైన లక్ష్యాల పట్ల అవగాహన పెంపొందించేలా సాగాయి.

# తాగునీటి సరఫరాకు ప్రత్యామ్నాయ ప్రణాళికలు అమలు చేయాలి

**పంటల రక్షణకు రానున్న 15-20 రోజులు కీలకం.**

**నీటి సంరక్షణ, ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి:**

**సీఎస్ సంజయ్ జాజు**



సంగారెడ్డి, అక్టోబర్ 15 మనం న్యూస్ ప్రతినిధి :- ఎల్నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో చోటు చేసుకుంటున్న మార్పులు, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రస్తుత పంటలను కాపాడేందుకు వ్యవసాయ, విద్యుత్, నీటిపారుదల శాఖలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు.

ఎల్నినో ప్రభావంతో నీటి లభ్యత, వ్యవసాయ రంగంపై పడే ప్రభావాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు గురువారం సీఎస్ సంగారెడ్డి జిల్లాలో పర్యటించారు. ఇందులో భాగంగా సింగూరు జలాశయంలో నీటి నిల్వలను పరిశీలించారు.

అనంతరం పుల్కల్ మండలం పెద్దారెడ్డిపేట వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లో ట్రాన్స్కో సీఎండీ జితేష్ వి. పాటిల్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి, నీటిపారుదల, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్, వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, గ్రామీణాభివృద్ధి తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.

సంగారెడ్డి, కామారెడ్డి, నిజామాబాద్, మెదక్ జిల్లాల్లో తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ చర్యలపై సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సింగూరు జలాశయంలో నీటిమట్టం, జిల్లాలో తాగునీటి లభ్యత, వర్షపాతం, పంటల సాగు పరిస్థితులు, తాగునీటి సరఫరాకు రూపొందించిన ప్రత్యామ్నాయ ప్రణాళికల గురించి సీఎస్కు వివరించారు.

ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, సింగూరు, మంజీరా జలాశయాల్లో నీటి నిల్వలు, భూగర్భ జలాల పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని అందుబాటులో ఉన్న నీటిని ప్రణాళికాబద్ధంగా వినియోగించాలని సూచించారు. గ్రామాల వారీగా తాగునీటి అవసరాలను గుర్తించి, అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో కార్యాచరణ ప్రణాళికలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఆగ్మెంటేషన్ అవసరమైన పనులన్నింటినీ నవంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో అవసరమైనప్పుడు నీటి రవాణా ఏర్పాట్లు చేయడంతో పాటు అవసరమైన బోర్వెల్లను హైరింగ్ చేసుకోవడానికి చర్యలు చేపట్టాలని సూచించారు.

రానున్న 15-20 రోజులు పంటల రక్షణకు అత్యంత కీలకమైనందున వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పంటల పరిస్థితులను పరిశీలించి రైతులకు అవసరమైన సూచనలు అందించాలని తెలిపారు. ట్రాన్స్ఫార్మర్లపై అధిక విద్యుత్ భారం పడకుండా చర్యలు తీసుకోవడంతో పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలన్నారు. నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఆరుతడి, స్వల్పకాలిక ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.

పశుగ్రాసం కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, వీబీజీ రామ్ జీ పథకం కింద నీటి సంరక్షణ పనులు, నీటి నిల్వ కుంటల నిర్మాణం వంటి పనులను గుర్తించి చేపట్టాలని, అవసరమైన పనుల జాబితాను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.

అనంతరం చౌటకూర్ గ్రామంలో కౌలు రైతు గొల్ల మహేష్ ఏడు ఎకరాల్లో సాగు చేస్తున్న పత్తి పంటను సీఎస్ పరిశీలించారు. వర్షాలు సకాలంలో కురవకపోవడంతో పత్తి దిగుబడి గణనీయంగా తగ్గే అవకాశం ఉందని రైతు వివరించారు. వర్షపాతం లోటు, వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగు చేయగల స్వల్పకాలిక కూరగాయ పంటలను సాగు చేయాలని సీఎస్ సూచించారు.

ట్రాన్స్కో సీఎండీ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భ జలమట్టాలు తగ్గి విద్యుత్ మోటార్లు, ట్రాన్స్ఫార్మర్లపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉందన్నారు. రైతులు తక్కువ నీటితో సాగు చేయగల ఆకుకూరలు, కూరగాయలను పండించడంతో పాటు కోళ్ల పెంపకం, గొర్రెల పెంపకం వంటి అనుబంధ రంగాల ద్వారా అదనపు ఆదాయం పొందేలా సంబంధిత శాఖల అధికారులు తగిన సలహాలు, సూచనలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, నీటిపారుదల, ఆర్డబ్ల్యూఎస్, వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, గ్రామీణాభివృద్ధి, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాలు అమలు చేయకుండా కార్మికులను శ్రమదోపిడీకి పాల్పడుతున్న యాజమాన్యాలు

**కార్మికులకు వ్యతిరేకమైన లేబర్ కోడ్స్ రద్దు చేయాలి.**

**చట్టం ప్రకారం కార్మికులకు బోనస్ ఇవ్వాలి.**

**పెరిగిన ధరల అనుగుణంగా శాస్త్రీయంగా కనీస వేతనాలను పెంచాలి.**

**సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు.**

**పాశమైలారం పారిశ్రామిక క్లస్టర్ లో సిఐటియు పాదయాత్ర.**



సంగారెడ్డి అక్టోబర్ 15 మనం న్యూస్ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాలు అమలు చేయకుండా కార్మికుల శ్రమ దోపిడికి యాజమాన్యాలు పాల్పడుతున్నయని, జీవో నెంబర్ 6 ప్రకారం కనీస వేతనాలను యాజమాన్యాలు అమలు చేయాలని, చట్టం ప్రకారం బోనస్ ఇవ్వాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ. 42000/- పెంచాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు డిమాండ్ చేశారు..

బుధవారం నా డు పాశమైలారం పారిశ్రామిక క్లస్టర్ లో సిఐటియు ఆధ్వర్యంలో ఇస్నాపూర్ ఎక్స్ రోడ్ వరకు పాదయాత్ర నిర్వహించడం జరిగింది.₹ ఈ పాదయాత్రలో ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కనీస వేతనాలను సవరిస్తూ జీవో నెంబరు.6ను రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా విడుదల చేసిందని తెలిపారు ఈ పెరిగిన వేతనాలను 2026 జూన్ ఒకటో తేదీ నుండి అమలు చేయాలని ఉన్నప్పటికీ అమలు చేయకుండా కార్మికులను శ్రమదోపిడికి యాజమాన్యాలు పాల్పడుతున్నాయని అన్నారు. సిఐటియు యూనియన్లు ఉన్న పరిశ్రమల్లో పెరిగిన కనీస వేతనాలు అమలు చేయించడం జరుగుతుందని అన్నారు. ఇంకా అనేక పరిశ్రమల్లో అమలు కావడంలేదని, అమలు చేయించవలసిన కార్మిక శాఖ ప్రభుత్వ అధికార యంత్రం ఏమాత్రం పట్టించుకోవడంలేదని అన్నారు. కనీస వేతనాలకు కంటే ఎక్కువ ఉన్నా సరే వాటి పైన 10 శాతం వేతనాలు పెంచాలని జీవోలో ఉందని అన్నారు.

కనీస వేతనాలను శాస్త్రీయంగా సవరించకపోగా ఎప్పుడూ లేని విధంగా రాష్ట్రాన్ని 3 జోన్లుగా విభజించిందని అన్నారు. కుటుంబ అవసరాలు, జీవన వ్యయం, వినియోగదారుల ధరల సూచీ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకో లేదని అన్నారు. కనీస వేతనాలను శాస్త్రీయంగా సవరించి రూ.42,000/-లుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల యాజమాన్యాలు జీవో నెం.6 ప్రకారం కనీస వేతనాలను తక్షణమే అమలు చేయాలని, దసరా పండుగకు బోనస్ చట్టం ప్రకారం ఇవ్వాలని, చట్టబద్ధమైన ఈఎస్ఐ పిఎఫ్ ఓటి డబుల్ ఇయర్లీ సెలవులు వంటివి అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మికులు సంఘటితంగా పోరాడి సాధించుకోవాలనే అన్నారు. అక్టోబర్ 25న పారిశ్రామిక కార్మికులతో చలో హైదరాబాద్, డిసెంబర్ 1 2 3 తేదీలలో ఢిల్లీ ఆక్యుపై నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ ఆందోళన పోరాటాల్లో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పాశమైలారం పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ సిఐటియు రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు అతిమేల మానిక్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి. పాండురంగారెడ్డి, కిర్బీ యూనియన్ జనరల్ సెక్రెటరీ వివిఎస్ రాజు, శాండ్విక్ జనరల్ సెక్రెటరీ ప్రదీప్, నాయకులు తలారి శ్రీనివాస్ రాజు వెంకటేష్ మల్లేష్ సుధాకర్ శ్యామ్ ఎడుకొండల్ విట్టల్ సోమన్న రాజారెడ్డి శంకర్ బిలాల్ వెంకట్రావు సత్తిబాబు నారాయణ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు..



## వర్గల్ శాఖా గ్రంథాలయాన్ని సందర్శించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం

**- పాత భవనం నుంచి నూతన భవనానికి గ్రంథాలయాన్ని తరలించేందుకు కృషి చేస్తానని హామీ**

మనం న్యూస్ - సిద్దిపేట రిపోర్టర్ అక్టోబర్ 15: సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం వర్గల్లోని శాఖా గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం గ్రంథాలయం నిర్వహిస్తున్న పాత భవనాన్ని పరిశీలించడంతో పాటు, నూతనంగా నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని సందర్శించి అక్కడి సౌకర్యాలను పరిశీలించారు.

నూతన గ్రంథాలయ భవన నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో, పాత భవనం నుంచి కొత్త భవనానికి గ్రంథాలయాన్ని తరలించేందుకు తన వంతు కృషి చేస్తానని దరిపల్లి చంద్రం హామీ ఇచ్చారు. నూతన భవనంలో గ్రంథాలయాన్ని ప్రారంభించేందుకు అవసరమైన పుస్తకాలు, పుస్తకాలు భద్రపరిచే ర్యాకులు, ఫర్నిచర్తో పాటు ఇతర అవసరమైన సామగ్రిని సమకూర్చేందుకు కృషి చేస్తానని తెలిపారు.

గ్రంథాలయాలు విద్యార్థులకు, యువతకు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, గ్రామీణ ప్రాంతాల్లో పఠన సంస్కృతిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. నూతన భవనంలో అవసరమైన సౌకర్యాలను కల్పించి, గ్రామ ప్రజలకు మెరుగైన గ్రంథాలయ సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ మోహన్, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు తేజస్విని, అరవింద్ రెడ్డి, కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ పసుల దుర్గయ్య, గ్రంథాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## జోగిపేటలో ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు అందిస్తున్న ఉచిత కోచింగ్ తరగతులను సందర్శించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్,

సంగారెడ్డి అక్టోబర్ 1 5 మనం న్యూస్ ప్రతినిధి: జోగిపేటలోని నెహ్రూ మెమోరియల్ డిగ్రీ కళాశాలలో ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు అందిస్తున్న ఉచిత కోచింగ్ తరగతులను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్. సందర్శించారు.

ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో మాట్లాడిన జిల్లా ఎస్పీ, పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు క్రమశిక్షణతో చదవాలని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిరంతర సాధనతో లక్ష్యాన్ని చేరుకోవచ్చని అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు. ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకుని ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించాలని అభ్యర్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్., జోగిపేట సీఐ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగతో పీహెచ్‌సీలో సందడి

**రాజగోపాలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ వేడుకలు**



నంగునూరు, అక్టోబర్ 15 సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం విధి నిర్వహణలో నిత్యం బిజీగా ఉండే వైద్య సిబ్బంది ఒక్కచోట చేరారు. రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు. సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ సంస్కృతికి, గ్రామీణ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్సీ) లో గురువారం ఘనంగా నిర్వహించారు. పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆస్పత్రి ఆవరణలో పూలతో అందంగా బతుకమ్మలను అలంకరించారు. వాటి చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ ఆడి పాడారు. దీంతో ఆస్పత్రి ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది.

ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్క ృతి, గ్రామీణ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. ప్రకృతిని, పూలను ఆరాధిస్తూ మహిళలు ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని పేర్కొన్నారు. ఇలాంటి పండుగలు ప్రజల్లో ఐక్యతను, పరస్పర స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందించే సిబ్బంది విధులతో పాటు సంస్కృతి, సంప్రదాయాలకు కూడా ప్రాధాన్యమివ్వాలని సూచించారు. సిబ్బంది అందరూ ఐకమత్యంతో పనిచేయాలని కోరారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రతిరోజూ ప్రజలకు ఆరోగ్య సేవలు అందించే సిబ్బందికి బతుకమ్మ వేడుకలు ఆనందాన్ని పంచాయి. గ్రామీణ ప్రాంతాల్లో విధులు నిర్వహించే ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడిని పక్కనపెట్టి సంప్రదాయ పండుగను కలిసికట్టుగా జరుపుకున్నారు. ఇలాంటి వేడుకలు సిబ్బందిలో ఐక్యతను, పరస్పర సహకార భావనను పెంపొందిస్తాయని నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాస్కర్,శివయ్య, ఆరోగ్య విస్తరణ అధికారి స్వామి, ఏఎన్ఎంలు శారద, రేణుక, పద్మ, రజని, మంజుల, స్వర్ణలత, బాలలక్ష్మి, ఆరోగ్య సహాయకులు దుంబాల లింగం గౌడ్, నాగిళ్ల మహేందర్ గౌడ్, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస రెడ్డి, ఫార్మసిస్ట్ కృష్ణ, వివిధ గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు బాలికల భవిష్యత్తుకే శాపం

**- అరికట్టకపోతే సమాజానికే ప్రమాదం**

**బోరంచలో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భారీ అవగాహన సదస్సు**




మనూర్,అక్టోబర్ 15 (మనం న్యూస్): సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున హాజరయ్యారు.

**బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలు:**

ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త గడ్డం పల్లవి మాట్లాడుతూ, బాల్య వివాహం అనేది ఒక సామాజిక రుగ్మత అని, ఇది బాలికల జీవితాన్ని పూర్తిగా నాశనం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

- ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం:చిన్న వయస్సులో వివాహం, గర్భధారణ వల్ల తల్లీబిడ్డల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు వాటిల్లుతుంది. రక్తహీనత, ప్రాణాపాయ స్థితి ఏర్పడుతుంది.
- విద్యకు దూరం: వివాహం తర్వాత బాలికలు చదువును మధ్యలోనే ఆపేయాల్సి వస్తుంది. దీంతో వారి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోతారు.
- మానసిక ఒత్తిడి:చిన్న వయస్సులోనే కుటుంబ బాధ్యతలు మోయలేక మానసికంగా కుంగిపోతారు.
- చట్టరీత్యా నేరం: బాల్య వివాహ నిషేధ చట్టం-2006 ప్రకారం 18 ఏళ్ల లోపు బాలికను, 21 ఏళ్ల లోపు బాలుడిని వివాహం చేయడం నేరం. ఇందులో పాల్గొన్న తల్లిదండ్రులు, పెళ్లి చేసిన పురోహితుడు, బంధువులకు 2 సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు.

**బాలికల విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి:**

బాలికలకు చిన్న వయస్సులోనే వివాహాలు చేయకుండా, ఉన్నత విద్యను అందించి తమ కాళ్లపై తాము నిలబడేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. ఒక బాలిక చదువుకుంటే ఒక కుటుంబమే కాదు, ఒక సమాజమే బాగుపడుతుందని అన్నారు.

**ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలు, బాలికల కోసం అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, బేటీ బచావో-బేటీ పడావో, సుకన్య సమృద్ధి యోజన, ఉచిత విద్య, హాస్టల్ సౌకర్యం వంటి పథకాలపై అవగాహన కల్పించారు. అర్హులైన వారు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే 1098 (చైల్ లైన్), 100 (పోలీస్), 181 (మహిళా హెల్ప్ లైన్) నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

**సర్పంచ్ బీరప్ప మాట్లాడుతూ..**

గ్రామ సర్పంచ్ పంచగామ బీరప్ప మాట్లాడుతూ, బోరంచ గ్రామాన్ని బాల్య వివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దుతామని ప్రతిజ్ఞ చేశారు. బాలికల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలంటే వారికి నాణ్యమైన విద్య, భద్రత కల్పించడం మనందరి బాధ్యత అని అన్నారు. గ్రామంలో ఎక్కడైనా బాల్య వివాహం జరిగితే పంచాయతీ దృష్టికి తీసుకురావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఫైనాన్షియల్ స్పెషలిస్ట్ పుల్యంటి నర్సింలు, గ్రామ ఉపసర్పంచ్ మొల్ల కరీం, వార్డు సభ్యులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు, యువత పాల్గొన్నారు.

# భక్తుల కొంగుబంగారం..కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి

**చిట్కుల్ శ్రీ తుల్జా భవాని అమ్మవారు!**
**- భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు**
**- నవరాత్రుల్లో నిత్య అన్నదానం**
**- భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు**
**- ఆలయ వ్యవస్థాపకులు కే.జనార్దన్ చారి**

పటాన్చెరు, అక్టోబర్ 15 (మనం న్యూస్): భక్తుల పాలిట కొంగుబంగారంగా, కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారిగా చిట్కుల్ శ్రీ తుల్జా భవాని మాత భక్తుల పూజలు అందుకుంటున్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ ఆదర్శ్ కాలనీలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకునేందుకు పటాన్చెరు నియోజకవర్గంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు.

**2018లో స్వయంభువుగా వెలసిన అమ్మవారు..**

చిట్కుల్ ఆదర్శ్ కాలనీలో 2018లో వేపచెట్టు కింద శ్రీ తుల్జా భవాని మాత స్వయంభువుగా వెలసినట్లు భక్తులు విశ్వసిస్తున్నారు. అప్పటి నుంచి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయ వ్యవస్థాపకులు కే. జనార్దన్ చారి ఆధ్వర్యంలో 2022 నుంచి ప్రతి సంవత్సరం దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు.



**నవరాత్రుల్లో ప్రత్యేక పూజలు.. చండీ హోమం**

దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు చండీ హోమం చేపడుతున్నారు. నవరాత్రుల సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆలయం చుట్టూ 11 ప్రదక్షిణలు చేస్తే తమ కోరికలు నెరవేరుతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు.

**ప్రతి వారం 500 మందికి అన్నదానం..**

ఆలయంలో అన్నదాన కార్యక్రమం విశేషంగా కొనసాగుతోంది. ప్రారంభంలో ప్రతి శుక్రవారం ఐదుగురు భక్తులతో మొదలైన అన్నదానం, ప్రస్తుతం ప్రతి వారం సుమారు 500 మంది భక్తులకు సేవలందించే స్థాయికి చేరింది. నవరాత్రి ఉత్సవాల సమయంలోనూ నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ భక్తులకు అన్నప్రసాదం అందిస్తున్నారు.



**నవరాత్రి దీక్షలో విజయలక్ష్మి అమ్మవారు..**

2022 నుంచి విజయలక్ష్మి అమ్మవారు దసరా నవరాత్రుల సందర్భంగా ఆలయంలో నవరాత్రి దీక్షను కొనసాగించడం ప్రత్యేకతగా నిలుస్తోంది. అమ్మవారిపై భక్తితో దీక్ష చేపట్టి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

**భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం**
**- ఆలయ వ్యవస్థాపకులు జనార్దన్ చారి**



ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు కే. జనార్దన్ చారి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం దసరా నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు, చండీ హోమంతో పాటు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. విజయదశమి రోజున అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారని తెలిపారు. శ్రీ తుల్జా భవాని మాతపై భక్తులకు అపారమైన విశ్వాసం ఉందని, అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తుల ఆదరణతో ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలను మరింత ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని జనార్దన్ చారి పేర్కొన్నారు.

## ఎల్గోయి గ్రామంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

**' సరస్వతి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు**



మనూర్ అక్టోబర్ 15(మనం న్యూస్):మనూర్ మండల పరిధిలోని ఎల్గోయి గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో, వైభవంగా కొనసాగుతున్నాయి. గ్రామంలోని అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో, పూలతో సుందరంగా అలంకరించారు.

ఇందులో భాగంగా గురువారం నాడు అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. చదువుల తల్లి అలంకారంలో అమ్మవారిని చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

**'కుంకుమార్చనలో మహిళల భక్తి పారవశ్యం**

ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళా భక్తులతో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమతో అర్చన చేసి, తమ కుటుంబాల సుఖసంతోషాల కోసం మొక్కుకున్నారు. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తి నామస్మరణతో మారుమోగింది.

**'కనుల పండుగగా దీపోత్సవం**

సాయంత్రం అమ్మవారి ఆలయంలో దీపోత్సవం కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. వందలాది దీపాలతో ఆలయం దేదీప్యమానంగా వెలిగిపోయింది. భక్తులంతా దీపాలు వెలిగించి అమ్మవారికి హారతులు ఇచ్చారు. దీప కాంతుల నడుమ అమ్మవారి దర్శనం కనుల పండుగగా సాగింది.

**'భక్తులకు అన్నదానం**

ఈ కార్యక్రమాల అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులంతా కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళా భక్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## చేనేత అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ దూడం వెంకటరమణకు పూజల హరికృష్ణ హృదయపూర్వక శుభాకాంక్షలు





మనం న్యూస్ - సిద్దిపేట రిపోర్టర్ అక్టోబర్ 15: తెలంగాణ రాష్ట్ర చేనేత అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేసిన దూడం వెంకటరమణను సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తన మిత్రుడు దూడం వెంకటరమణ తెలంగాణ రాష్ట్ర చేనేత అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించడం పట్ల పూజల హరికృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఈ కొత్త బాధ్యతల్లో ఆయన విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ, చేనేత రంగ అభివృద్ధికి, చేనేత కార్మికుల సంక్షేమానికి విశేష కృషి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో చేనేత రంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందని, ఎంతో నైపుణ్యంతో తమ కళను కొనసాగిస్తున్న చేనేత కార్మికుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులకు అండగా నిలుస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, చేనేత రంగాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆకాంక్షించారు. అదేవిధంగా చేనేత కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా మరిన్ని ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని, వారి ఆర్థిక అభ్యున్నతికి తోడ్పడాలని పూజల హరికృష్ణ కోరారు. చేనేత ఉత్పత్తులకు మరింత ప్రోత్సాహం లభించేలా, చేనేత వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న కుటుంబాలకు భరోసా కల్పించే దిశగా కృషి చేయాలని సూచించారు. దూడం వెంకటరమణ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, చేనేత కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేయాలని, చేనేత రంగ అభివృద్ధికి తన వంతు కృషి చేయాలని పూజల హరికృష్ణ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మరోసారి దూడం వెంకటరమణకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన పదవీకాలం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

# మైనర్ బాలికపై అత్యాచారం. నిందితుడికి 20 ఏళ్ల జైలు

**రూ.18 వేల జరిమానా విధించిన సిద్దిపేట న్యాయస్థానం**




నంగునూరు, అక్టోబరు 15 మనం న్యూస్:- సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మైనర్ బాలికను ప్రేమ పేరుతో నమ్మించి, అపహరించి, వివాహం చేసుకుని అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి న్యాయస్థానం కఠిన శిక్ష విధించింది. నేరం రుజువు కావడంతో 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతోపాటు రూ.18 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. మహిళలు, బాలికలపై నేరాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవనే విషయాన్ని ఈ తీర్పు మరోసారి స్పష్టం చేసింది. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలానికి చెందిన మైనర్ బాలికను బండి భాస్కర్ (27) ప్రేమ పేరుతో నమ్మించాడు. వివాహం చేసుకుని అత్యాచారం చేశాడని వచ్చిన ఫిర్యాదు మేరకు 2022 ఏప్రిల్ 22న రాజగోపాలపేట పోలీస్ స్టేషన్లో పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. అప్పటి దర్యాప్తు అధికారి, రాజగోపాలపేట ఎస్సై మహిపాల్రెడ్డి, సిద్దిపేట ఏసీపీ దేవారెడ్డి సమగ్ర దర్యాప్తు చేపట్టారు. అవసరమైన సాక్ష్యాధారాలను సేకరించి న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారు. విచారణ సందర్భంగా ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాది సాదుల ఆత్మారాములు వాదనలు వినిపించారు. సాక్షుల వాంగ్మూలాలు, సమర్పించిన ఆధారాలను పరిశీలించిన సిద్దిపేట మొదటి అదనపు జిల్లా న్యాయస్థానం న్యాయమూర్తి వై.జయప్రసాద్ నిందితుడిని దోషిగా నిర్ధారించారు. 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతోపాటు రూ.18 వేల జరిమానా విధిస్తూ తీర్పు ప్రకటించారు. ఈ కేసు విచారణలో ప్రస్తుత సిద్దిపేట రూరల్ సీఐ విద్యాసాగర్, ఎస్సై టి.వివేక్, ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, లైజనింగ్ అధికారి శ్రీనివాస రెడ్డి, సీడీఓ రవి, భరోసా కేంద్రం ఇన్చార్జి ఇన్స్పెక్టర్ బి. దుర్గ, భరోసా న్యాయాధికారి సౌమ్య, భరోసా సిబ్బంది సమన్వయంతో సహకరించారు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను, సిబ్బందిని సిద్దిపేట పోలీసు కమిషనర్ రష్మి పెరుమాళ్, ఐపీఎస్ అభినందించారు.

**మహిళల భద్రతకు ప్రాధాన్యం**

మహిళలు, బాలికలపై ఎలాంటి నేరాలు జరిగినా భయపడకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని పోలీసు కమిషనర్ సూచించారు. మహిళల భద్రతకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు నేరస్థులకు చట్టప్రకారం కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

---

## త్వరలో వర్గల్ గ్రంథాలయం నూతన భవనంలోకి తరలిస్తాం

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం**

వర్గల్ అక్టోబర్ 15 మనం న్యూస్: గ్రంథాలయాన్ని త్వరలోనే నూతన భవనంలోకి తరలిస్తామని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం ప్రకటించారు.గురువారం ఆయన వర్గల్ లో పర్యటించి, ముందుగా నూతనంగా నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ప్రస్తుతం నడుస్తున్న గ్రంథాలయానికి వెళ్లి ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ నెలకొన్న సమస్యలు, పాఠకులకు అందుతున్న సౌకర్యాలు, పుస్తకాల లభ్యత తదితర వివరాలను లైబ్రేరియన్ శ్రీనివాస్ ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రంథాలయ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పాఠకులకు ఇబ్బంది కలగకుండా అవసరమైన ఫర్నిచర్, కుర్చీలు, టేబుల్స్ తో పాటు పోటీ పరీక్షలకు ఉపయోగపడే కొత్త పుస్తకాలు, దినపత్రికలు సమకూరుస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు, యువత గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఆయన వెంట మాజీ ఎంపీపీ మోహన్, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, నాయకులు అరవింద్ రెడ్డి, కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, పసుల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.






## ప్రభుత్వ విద్యా వ్యవస్థ అభివృద్ధిలో కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యం పెరగాలి

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**- రామచంద్రాపురంలో రౌండ్ టేబుల్ ఇండియా స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన**

రామచంద్రాపురం, అక్టోబర్ 15(మనం న్యూస్) : పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ విద్యా వ్యవస్థల అభివృద్ధిలో కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యం మరింత పెరగాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని కాశిరెడ్డిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో రౌండ్ టేబుల్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 32 లక్షల రూపాయల నిధులతో నిర్మించ తలపెట్టిన నాలుగు అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు గురువారం సాయంత్రం ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే నిధులతోపాటు పరిశ్రమలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రభుత్వ విద్యాసంస్థలను అభివృద్ధి బాటలో ముందుకు తీసుకుని వెళుతున్నామని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మరిన్ని ప్రభుత్వ విద్య సంస్థలు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. ఇందుకు స్వచ్ఛంద సంస్థల సహకారం మరింత పెరగాలని కోరారు. నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి రౌండ్ టేబుల్ స్వచ్ఛంద సంస్థ మరిన్ని నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి భాస్కర్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత, రౌండ్ టేబుల్ ఇండియా సైబరాబాద్ వన్ చైర్మన్ ప్రశాంత్, సీనియర్ నాయకులు పరమేష్, ఐలేష్, రాజు, సంస్థ ప్రతినిధులు లక్ష్య జైన్, నిర్మల్ గుప్తా, ఆనంద సాగర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# బీరంగూడలో వైభవంగా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్**



అమీన్పూర్, అక్టోబర్ 15 (మనం న్యూస్): బీరంగూడ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీ, వందనపురి కాలనీలలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీలలో కొలువుదీరిన అమ్మవార్లను దర్శించుకుని, వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి, హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీవాసులు నందారం నరసింహ గౌడ్ను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

**దసరా ఉత్సవాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక..**

**- మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్**

ఈ సందర్భంగా నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు నిదర్శనమని అన్నారు. రాఘవేంద్ర కాలనీ, వందనపురి కాలనీల ప్రజలు ఐకమత్యంతో, భక్తిభావంతో నవరాత్రి ఉత్సవాలను ఇంత వైభవంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. భవానీ అమ్మవారి కటాక్షంతో డివిజన్ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడంతో పాటు మన సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాఘవేంద్ర కాలనీ అధ్యక్షుడు మల్లేష్, ఉపాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, కోశాధికారి గోపి, శంకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఉత్సవ కమిటీ నిర్వాహకులు, కాలనీవాసులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

---

## ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉంది

**- నీటిని వృధా చేయవద్దు**
**పిప్రి సర్పంచ్ మాలి పటేల్ మారుతి.**



మనూర్ అక్టోబర్ 15(మనం న్యూస్): ఎల్ నినో ప్రభావం కారణంగా ఈ సంవత్సరం వర్షపాతం తక్కువగా నమోదైనందున గ్రామ ప్రజలు నీటిని వృధా చేయకుండా జాగ్రత్తగా వాడుకోవాలని పిప్రి గ్రామ సర్పంచ్ మాలి పటేల్ మారుతి ఒక ప్రకటనలో కోరారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గతంలో కురిసిన వర్షాలతో పోలిస్తే ఈ ఏడాది వర్షపాతం చాలా తక్కువగా ఉందని, దీని వల్ల భూగర్భ జలాలు, చెరువులు, బావుల్లో నీటి మట్టం తగ్గే ప్రమాదం ఉందని తెలిపారు.

గ్రామంలో తాగునీటి కొరత రాకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా పంట పొలాలకు, ఇళ్లలో నీటిని అవసరానికి మించి వాడరాదని, వృధా చేయవద్దని విజ్ఞప్తి చేశారు.

నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, నీటిని పొదుపుగా వాడితేనే భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. గ్రామ ప్రజలంతా సహకరించాలని కోరారు.

---

## దేశంలోనే తొలిసారిగా మంచితనంపై పాఠ్యాంశం

**ఐఐటీ హైదరాబాద్లో వినూత్న కోర్సు.. 140 మందికి పైగా విద్యార్థుల నమోదు**



కంది ,మనం న్యూస్ అక్టోబర్ 14: విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం, మానవీయ విలువలు, సామాజిక బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో ఐఐటీ హైదరాబాద్ దేశంలోనే తొలిసారిగా మంచితనంపై ఒక విద్యా క్రెడిట్ కోర్సును ప్రారంభించింది. 'మంచితనం-వ్యక్తిత్వం, బాధ్యత, మానవ వికాసం' పేరుతో ప్రవేశపెట్టిన ఈ ఐచ్ఛిక కోర్సులో ఇప్పటికే 140 మందికి పైగా విద్యార్థులు చేరారు. ఏడు తరగతులుగా నిర్వహించే ఈ కోర్సులో మంచి జీవితం, వ్యక్తిత్వ నిర్మాణం, సామాజిక బాధ్యత, శారీరక, మానసిక, భావోద్వేగ వికాసం వంటి అంశాలను బోధిస్తారు. ఈ కోర్సును ఇన్స్టిట్యూట్ ఆఫ్ గుడ్నెస్ వ్యవస్థాపకుడు రవి శర్మ బోధిస్తున్నారు. అలాగే, ప్రథమ సంవత్సరం విద్యార్థులందరికీ తప్పనిసరిగా ఉండేలా మానసిక ఆరోగ్యం, స్థైర్యంపై మరో ఒక క్రెడిట్ కోర్సును ప్రారంభించారు. ఇందులో ఒత్తిడి నియంత్రణ, సమయపాలన, ఆరోగ్యకరమైన సంబంధాలు, మానసిక స్థైర్యం, వ్యసనాల నివారణపై అవగాహన కల్పిస్తారు. విద్యార్థులు చదువులోనే కాకుండా వ్యక్తిత్వంలోనూ ఎదిగి, సమాజానికి బాధ్యతాయుతమైన పౌరులుగా సేవలందించేలా ఈ కోర్సులను రూపొందించినట్లు ఐఐటీ హైదరాబాద్ సంచాలకుడు ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి తెలిపారు.



# దసరా వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జగ్గారెడ్డి

**అంబేడ్కర్ స్టేడియంలో ఏర్పాటు చేయనున్న 55 అడుగుల రావణాసురుడి బొమ్మ.**

**స్టేడియం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, దసరా వేడుకలకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని నిర్వాహకులకు సూచన.**

**కార్యక్రమం లో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్,**





సంగారెడ్డి అక్టోబర్ 15 మనం న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి పట్టణంలోని అంబేడ్కర్ స్టేడియంలో దసరా ఉత్సవాల కోసం జరుగుతున్న ఏర్పాట్లను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గురువారం పరిశీలించారు. రావణ దహనం కోసం సిద్ధం చేస్తున్న 55 అడుగుల రావణాసురుడి బొమ్మతో పాటు బాణసంచా కాల్చేందుకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.



గత ముప్పై ఏళ్లుగా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ స్టేడియంలో ఏటా దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. భారీ రావణాసురుడి బొమ్మ దహనం, పెద్ద ఎత్తున బాణసంచా ప్రదర్శనతో పాటు ప్రముఖ కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ ఏడాది కూడా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు జగ్గారెడ్డి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

ఏర్పాట్ల పరిశీలన సందర్భంగా స్టేడియంతో పాటు చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జగ్గారెడ్డి సూచించారు. ముళ్లకంపలను తొలగించి, చెత్తాచెదారం లేకుండా మైదానాన్ని శుభ్రం చేయాలని మున్సిపల్ సిబ్బందికి, ఉత్సవ నిర్వాహకులకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, భవాని యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బెస్త నగేష్, సభ్యులు, నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, కిరణ్ గౌడ్ , శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.




## ఎంపీ, ఎమ్మెల్యే ఆదేశాలతో తూమ్నూర్‌లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన సర్పంచ్ సంజీవ్

మనూర్, అక్టోబర్ 15 (మనం న్యూస్): సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ మండలం తూమ్నూర్ గ్రామంలో గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులకు స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.

జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షేట్కార్, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ సంజీవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, రేషన్ డీలర్ సమక్షంలో అర్హులైన లబ్ధిదారులకు సర్పంచ్ సంజీవ్ స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డులను అందజేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ సంజీవ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డుల ద్వారా పారదర్శక సేవలు అందుతాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డులు అందేలా కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎంపీడీవో

అల్లాదుర్గం మనం న్యూస్ అక్టోబర్ 15).. మండల పరిధి లోని అప్పాజీ పల్లి గ్రామంలో ఐ జి ఎల్ మినరల్ వాటర్ ప్లాంట్ ను గురువారం ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ త్రాగునీరు విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని, శుద్ధమైన తాగనీరు తో ఆరోగ్య పరిరక్షణకు తోడ్పాటు అందిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గంధాలి రవికుమార్ , ఏపీ ఓ సుధాకర్, టి ఏ రాహుల్, కార్యదర్శి నవీన్ కుమార్, వార్డు సభ్యులు సాయిలు, నజీర్, బేతయ్యి, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

